# విప్లవాంగన

కె. సభా

రుధిరకడలిలో విప్లవ తరంగాల కదలికలో సమర నౌక తాండవం చేస్తోంది. నలుదిక్కుల ప్రళయభేరీ నినాదాలు వాయుతరంగాల్ని చీల్చుకుంటూ వెడుతున్నై. అంతరిక్షంలోని మబ్బుతునకలతో మంతనాలు సాగించే స్వాతంత్ర్యపతాకం ప్రజాహృదయాలలో కరుడుగట్టిన బానిస భావపరంపరల్ని చెదరగొడుతోంది.

అది సత్యాసత్యాలకు జరిగే చరిత్రాత్మక సమరం. న్యాయాన్యాయాలకు జరిగే భీకరకదనం. సత్యాన్ని బంధించడానికి సాహసించిన ముష్కర సైన్యవాహినులకు పవిత్రాశయాలతో ముందుకువేసే విప్లవవీరులకు హోరాహోరిగా పోరాటం జరుగుతోంది......వీధి మారుమూలల్లో విజయదుంధుభులు మ్రోగిపోతున్నై. నగరమంతా ప్రళయ దీపావళి జరుగుతోంది. ఇంటింటా పచ్చని పతాకతోరణాలు జాతీయతను వెదజల్లుతున్నై.

ఏవేపు నడచినా సైన్య ప్రవాహాలే. ఏదారి త్రొక్కినా రక్తస్రవంతులే. ఏ సమావేశం చూచినా స్వాతంత్ర్య ప్రతిజ్ఞలే, కంకణధారణలే. అంతా భీభత్సం. ప్రళయం. యుద్ధదేవత వికటాట్టహాస ఘోషారవముల గమనవేగములే...

సంధ్య కావచ్చింది. ఆకాశంలో బంగారు ముగ్గులు. మందగమనంతో సమీర విహారం...

కదనరంగానికి అనతి దూరంలోనే సుమతి నివాసం. ఆమె మనోహరుడు రణదేవుడు. వారి దాంపత్యం ప్రకృతిలోని ఒక ప్రధాన కేంద్రం. సౌందర్యార్చనే ఆప్రేమోపాసకుల అనుదిన చర్య. కళాగరిమల్లోని లాలిత్య శోభలే సుమతి హృదయంలోని వినూత్నభావ వీచికలకు ప్రత్యామ్నాయాలు. ప్రణయ ప్రవాహ కెరటాల అంచుల్లో తేలిపోయే మన్మథుని విరిపూల మకరందస్రవంతుల మాధుర్యాన్ని గ్రోలడమే ఆముద్దులజంట నిత్యాహారము...

మేడమీద వసారాలో రణదేవుడు నిల్చున్నాడు. పిలుపులు వినబడుతున్నై...సమర సీమ నుండి హాహాకారాలు...సుమతిని పిలిచాడు. ఆమె రావటంతోటే రణరంగంవేపు వేలెత్తి చూపాడు...

యుద్ధం...ప్రచండ మృత్యు తాండవ దృశ్యాలు......పతాకాలు ఎగురుతున్నై. పసినిసుగుల పాల శరీరాలు బుగ్గి ఐపోతున్నై. సమర యోధాంగనల సులలిత నవనీతకోమల శరీరాలకు ఫిరంగిగుండ్ల బహుమానాలు...

"సుమతీ"...? రణదేవుడు పలుకరించాడు.

"ప్రియా"...? హిమగళంతో సమాధానం అందింది...

"నేను కదనసీమకు వెడతాను"

"మీరా?...మీరు???"

"అవును...అవును...నేను వెడుతాను... అది నా విధి"

"వలపుల మధువులలో గరళాన్ని చిలికించి వెడతారా? వెన్నెల తేటలో మబ్బు దొంతరల్ని పేర్చి వెడతారా?"

"లేదు ... పొరబడుతున్నావు.....సోదర ప్రజానీకాన్ని నిరంకుశ రక్కసి నమలి మ్రింగుతుంటే ఎక్కడి వలపు...? పేదల హృదయసీమల్లో గాఢాంధకారం అల్లుకుపోతుంటే వెన్నెలతేట యెక్కడుంది? అంతా భ్రమ...నేను వలపుల మధువులో గరళాన్ని చిలికించడం లేదు. విప్లవ రుధిరాన్ని చిలికిస్తున్నా. వెన్నెలతేటలో సమరాగ్నిని జ్వలింపజేస్తున్నా...సుమతీ తప్పదు...... నా దేశం అగ్నిగుండంలో జ్వలింపబడుతుంటే, నా నాయకులు, అంధకార బంధురంలో నిరశన వ్రతాల్లో మాడి మసియౌతుంటే...నా అనుంగు సోదరీమణుల శీలసంపదలు బూడిదవౌతుంటే.....నిశ్శబ్దంగా నీతో ప్రణయతరంగాల ఈదుకుంటుంటే...

నాకంటే ద్రోహి యెవడుంటాడు...? నాకంటే కిరాతకు డెక్కడుంటాడు?"

ఆ వీరోచిత వచనాలకు సుమతి స్థంభించి పోయింది.....ఆమె నయనాలనుండి అశ్రుధారలు వెల్లువలు కట్టి ప్రవహించినై.

"దేవా... ఈ విప్లవంతో మనకేం సంబంధం? ఈ రాజకీయాలతో మనకేంపని? మన నిత్యజీవితానికి అడ్డు తగిలారా?"

"ఆగు...నీకింకా ఈ ప్రపంచం అర్థంకా లేదు. ఝాన్సీరాణీల లాంటి వీరాంగన లుదయించిన నా మాతృదేశంలో నీలాంటి పిరికివనిత లుదయించటం నా దౌర్భాగ్యం... అవమానకరం...నీ భవనంలోనే వుండు... [illegible] కోను. ప్రణయాని కిది సమయంకాదు. సంగ్రామానికి తరుణం కాదు...ఆలోచించుకో...అర్థం చేసుకో...నీకర్తవ్యాన్ని పాలించు... నేను వెడుతున్నా..."

రణదేవుడు వెళ్లిపోయాడు ...... సుమతి చూస్తూనే శిల్పచిత్రంలా నిలబడిపోయింది...

పదినిమిషాలు గడిచాయి......భవనంచుట్టూ ముట్టడి...విప్లవ తరంగాలు కొనలుసాగి సుమతి భవనాన్ని గూడా ఆక్రమించుకుంది...

సుమతి చూస్తూనే వుంది...రణదేవుడు రణరంగంలో స్వైర విహారం చేస్తున్నాడు...పసి బాలికల ప్రాణాల్ని రక్షించాడు......స్త్రీల శీలాన్ని కాపాడాడు...అక్కడే...కదనసీమలోనే ... ఒక అనాథ కన్యను...తీసుకుపోతున్నారు......రక్కసి మూకల వ్యూహం నుండి ఆ బాలిక ఆర్తనాదం చేసింది...రణదేవున్ని రక్తం పొంగి బుసలు కొట్టింది ...నిమిషంలో ఆ యువతిని రక్షించాడు...కానీ...


## సోనాల్




**QROSAL**

గ్రోసాల్

ఉబ్బసము, క్షయ, పడిసెము, దగ్గు, గొంతుకకట్టులు, మొదలగు అన్నివిధములైన దగ్గులకు అమోఘ ఔషధం.

ప్రత్తికోర, అడుగు పుండ్లు, కురుపులు, కాలుటవల్ల కలిగే పుండ్లు, కర్పాని, తీట, మొదలగు అన్ని విధములైన చర్మవ్యాధులను నివారించు గొప్పఔషధం.

**UTERONA**

యుటిరోనా

స్త్రీలకు ఏర్పడే సూతక వ్యాధి, కడుపునొప్పి, కడుపులో అవస్థ, గర్భం నిలవకుండావుండుట, అకాలబహిష్టు, మొదలైన వ్యాధులనుపోగొట్టి, పుత్రసంతానాన్ని ఇవ్వగల అద్భుతటానిక్.

*Mfg By:*—**BHARATH DRUG HOUSE,**

*Distributors* :— T. N. C. నాగలింగంపిళ్లై & సన్స్,

మందులషాపు : : మధుర

రణదేవుని గుండెలో వరుసగా మూడు తుపాకి గుండ్లు దూరిపోయినై......ఆ...పవిత్ర భారతయోధుడు కదనకేళిలో అశువుల్ని విడిచాడు...

సుమతి హృదయంపై సమ్మెట దెబ్బ పడింది ...ఆమె రక్తం కరుడుగట్టింది...స్పృహతప్పింది...

సేవికల పరిచర్యతో పైకిలేచింది...సింహం పిల్లలా గర్జించింది. క్షణకాలంలో సమరసీమ చేరుకుంది.

ఆ శక్తిస్వరూపిణి రాకతో సమరభూమి ఉడికెత్తిపోయింది—రక్తస్రవంతుల్లో స్నానంచేసిన ఆ యోధంగన ఆకృతి దమనపటాలానికి మృత్యు దేవతలా కనిపించింది......

"ఓటమి భారత వీరుల చరిత్రలో లేదు ఖబడ్దార్...రాణా ప్రతాపుని ప్రతాపాగ్ని కీలికల్ని ఈనాడు ఈ అసుర ప్రజానీకానికి చూపించండి... విజయమో వీరస్వర్గమో భరతయోధుల పవిత్ర నిర్ణయం...ఇది మన భూమి......మాతృదేశ విముక్తి కోసం మీ అమూల్య జీవితాల్ని బలియివ్వడానికి వెనుదీయకండి. యుద్ధం చెయ్యండి......లేదా చావండి"

సమర రంగానికి ఎలుగెత్తి ఆమె అందిచ్చిన సందేశం...అదే...

నిమిషాలు గడచిపోతున్నై...అంతరిక్షంలో మేఘాలు కనబడడం లేదు...విమానాల రొద వినిపించింది...యుద్ధరంగం శ్మశానవాటికై పోయింది పీనుగుల పెంటలు నెత్తుటి వాగుల్లో తేలిపోతున్నై.

సమరయోధుల పావన హస్తాలకు తెగిపోని శృంఖలాలు తగులుతున్నై......సుమతిని చుట్టుముట్టారు నిరంకుశపు పెంపుడు బిడ్డలు...ఆ బానిస పందలకు బందీకావడానికి ఆమె ఆత్మ సమ్మతించలేదు...ఆ నరాంతకులు ఆమె శీలాన్ని అపహరించి పంచుకునే ప్రయత్నంలో వున్నారని ఆమె కనుక్కుంది.

గత్యంతరంలేదు. క్షణం గడిచితే ఎంత అవినీతి జరుగనుందో! ఆమె దేహం జలదరించింది... ఆమె కళ్లెదుటే రక్తంతో తడిసిన ఛురిక మెరుగుల్ని కక్కుతూ కనబడింది. ఆ ఛురికను విప్లవ రక్తంతో వుడికిపోతుండే గుండెల్లోకి చొప్పించింది.

నిశ్శబ్దం...ఎంత సాహసం! ఆమె ప్రాణాలు అనంత వాయుతరంగాలలో మిళితమై పోయినై...

విప్లవాంగన మరణించింది. ఆమె అమర జీవి...భారత రాజకీయాకాశంలో ఒక వెలుగుల తార రాలిపోయింది...సౌందర్య దృశ్యశోభిత పూల వనంలో ఒక సుగంధ సుమం...రాలిపోయింది... విప్లవ ఝంఝామారుతం శాంతించింది.

అది తాత్కాలికమే...ఈనాడో రేపో మళ్ళీ తుఫాను కలుగవచ్చు...

ఈనాటికీ ఆ విప్లవాంగన సమాధిచుట్టూ విప్లవకెరటాలు సుళ్ళు తిరుగుతుంటై.

సిద్ధమైనాయ్!

శ్రీ రామా

ఆఫీస్ కేలండర్లు

1947 వ సంవత్సరం, తెలుగు ఆఫీసు కేలండర్లు అందంగా తయారై సిద్ధంగా ఉన్నాయి.

వివరాలకు వ్రాయండి:

శ్రీ రామా & కో

39, ఆండర్సన్ వీధి, మదరాసు 1.